ఉ॥ ప్రసారము I
6-40 ఆంగ్లంలో వార్తలు
6-45 మంగళగానం
6-50 భక్తిగీతాలు
7-00 గాంధీ అంజలి
7-10 కార్యక్రమవివరణ
7-15 తమిళమున వార్తలు
7-30 వి. మణి: నాదస్వరం
7-55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం)
8-00 ఆంగ్లమున వార్తలు
8-15* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
12-00* కార్మికులకు
12-30 మాధ్యమిక పాఠశాలలకు
1-00 మాదర్ విగిప్పి (మద్రాస్‌నుండి రిలే)
1-30 కదంబం
1-40 హిందీలో వార్తలు
1-50 వాద్య సంగీతం†
2-00 తమిళములో వార్తలు
2-10 ఉన్నత పాఠశాలలకు
2-40 విరామ సంగీతం†
2-45* వాతావరణ సూచన ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III
5-15* వి. మణి: నాదస్వరం
6-00 స్థానిక ప్రకటనలు
6-05 ప్రాంతీయ వార్తలు
6-15 మద్రాస్ ఎ వలె
6-20 గ్రామస్థులకు (6-50 సమయసూచన)
7-15 తమిళములో వార్తలు
7-30 మద్రాస్ వలె
8-55 Topic for today
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 వంటకం
9-30 మద్రాస్ వలె
9-45 సంగీతమాల†
10-00 చిత్రగాన†
10-30 ఆంగ్లంలో వార్తలు
10-35 ప్రసార సమాప్తి

* [illegible] † [illegible] ‡ [illegible]

శుక్రవారం ఆగస్టు 30

హైదరాబాద్-ఏ

ఉ॥ ప్రసారము I

405.4 మీ (740 కిలోసై)

6-30* సుప్రభాత్
కార్యక్రమ వివరణ
6-40 ఆంగ్లంలో వార్తలు
6-45 భక్తిరంజని:
మహిమ్నాఖ్య స్తుతి
6-55 సూక్తి ముక్తావళి:
ఖురాన్-ఇ-షరీఫ్
7-00 తెలుగులో వార్తలు
7-15 గాంధీ మార్గము
7-30 టి. ఎన్. రాజరత్నంపిళ్లై:
నాదస్వరం†
7-45 కె. మహమూద్ బేగ్: తుమ్రీ
8-00 ఆంగ్లములో వార్తలు
8-15 దేశభక్తిపాటలు:
వి. వరలక్ష్మి బృందం
8-30 కనకవల్లి మహాలింగం
9-00* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

11-40 మాధ్యమిక పాఠశాలలకు
(విజయవాడనుండి రిలే)
12-10 మాధ్యమిక పాఠశాలలకు
(ఉర్దూ)
12-30 కార్మికుల కార్యక్రమము
(విజయవాడనుండి రిలే)
1 00 వనితావాణి
(విజయవాడనుండి రిలే)
1-40 హిందీలో వార్తలు
1-50 తెలుగులో వార్తలు
2-00 హైదరాబాద్ బి వలె
2-10 ఉర్దూలో వార్తలు
2-20 హైదరాబాద్ బి వలె
2-30* ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

6 00* స్థానిక ప్రకటనలు
6-05 ప్రాంతీయ వార్తలు
6-15 ప్రస్తుతాంశాలు
6-20 మరాఠీ శ్రోతలకు
7-00 తెలుగులో వార్తలు
7-15 గాంధీవద్ (హిందీ)
7-30 హైదరాబాద్ బి వలె
7-45 కర్ణాటక సంగీత కచేరి
(మద్రాస్‌నుండి రిలే)
8-55 Topic for today
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 ఉర్దూలో వార్తలు
9-30 నాటిక
(విజయవాడనుండి రిలే)
9-45 కె. మహమూద్ బేగ్: తుమ్రీ
షరాఫత్ హుస్సేన్:
ఖయాల్
10-30 ఆంగ్లంలో వార్తలు
10-35 వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి జనగణమన

హైదరాబాద్-బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

ఉ॥ ప్రసారము I

89.42 మీ (3355 కిలోసై)

6-30* హైదరాబాద్ ఏ వలె
7-45 ప్రసార సమాప్తి

ప్రసారము I (తరువాయి)

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఏ వలె
9 00* ప్రసారసమాప్తి

మ॥ ప్రసారము II

42.01 మీ (7140 కిలోసై)

11-40 హైదరాబాద్ ఏ వలె
12-10 వయొలిన్:
విజయవిద్వాంసుడు
12-30 హైదరాబాద్ ఏ వలె
2-00 వాతావరణ సూచన,
వయొలిన్: విజయవిద్వాంసుడు
2-30* ప్రసారసమాప్తి

సా॥ ప్రసారము III

60.12 మీ (4990 కిలోసై)

6-00* హైదరాబాద్ ఏ వలె

విజయవాడ

377.1 మీ (840 కిలోసై)

ఉ॥ ప్రసారము I

6-30* శుభోదయం
6-35 ప్రసార విశేషాలు
6-40 ఆంగ్లంలో వార్తలు
6-45 భక్తిరంజని
(హైదరాబాద్‌నుండి రిలే)
6-55 సూక్తిముక్తావళి
7-00 తెలుగులో వార్తలు
7-15 నేటి విశేషాలు
7-20 గాంధీ మార్గము
(హైదరాబాద్‌నుండి రిలే)
7-30 సెహగల్ చిత్రగీతాలు
పెదమస్తాన్ సాహెబ్:
క్లారినెట్
8-00 ఆంగ్లములో వార్తలు
8-15 హైదరాబాద్ వలె
8-30 హైదరాబాద్ వలె
9-00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

11-30* రాష్ట్రగానము
11-40 మాధ్యమిక పాఠశాలలకు
గృహ శిల్పాలు
ప్రసంగం
ఎమ్. జయప్రద
12-10 భారతదేశం: శైలాద్భుతం
12-20 వాద్య సంగీతం†

6-20 గ్రామస్థుల కార్యక్రమము
ప్రకటనలు, ధరలు, వాతావరణం
7-00 తెలుగులో వార్తలు
7-15 గ్రామస్థుల కార్యక్రమము
7-30 జయభేరి నాటిక
(మద్రాస్‌నుండి రిలే)
7-45 హైదరాబాద్ ఏ వలె
9-15 India and the Dragon
9-25 వినోద సంగీతం
9-30 హైదరాబాద్ ఏ వలె
9-45 కనకవల్లి మహాలింగం
10-30 హైదరాబాద్ ఏ వలె
10-35 వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి, జనగణమన

12-30 కార్మికుల కార్యక్రమము
రంగస్థం పాత్ర; సాంఘిక:
బండా
ప్రస్తుత విశేషము:
మన కర్తవ్యము
1-00 వనితావాణి
స్త్రీల కార్యక్రమము
పాట
అస్పృశ్యతా నివారణ
ప్రసంగం
గాంధీ సూక్తులు
ముందు జాగ్రత్తలు -
ఇంటి పనులలో
ప్రసంగం
ఎ. సరస్వతి
మీరుకోరినపాట
శ్రోతల లేఖలు
మంగళం
1-40 హిందీలో వార్తలు
1-50 తెలుగులో వార్తలు
2-00 వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

6-00* స్థానిక ప్రకటనలు
6-05 ప్రాంతీయ వార్తలు
6-20 గ్రామస్థుల కార్యక్రమము
గ్రామీణ రేడియోగోష్ఠి
గృహ నిర్మాణము,
అవసర సరుకులు
ప్రకటనలు, ధరలు, వాతావరణము
7-00 తెలుగులో వార్తలు
7-15 గ్రామస్థుల కార్యక్రమము
బావగారి కబుర్లు
7 30 జయభేరి రూపకం
(మద్రాస్‌నుండి రిలే)
7-45 సంగీత కచేరి
(మద్రాస్‌నుండి రిలే)
8-55 Topic for today
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 India and the Dragon
9-25 స్వరతరంగిణి†
9-30 నిరంతరాగ్ని నాటిక
9-45 బలిజేపల్లి రామకృష్ణ శాస్త్రి
10-30 ఆంగ్లంలో వార్తలు
10-35 వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి, జనగణమన

శనివారం ఆగస్టు 31

శక 1885 భాద్రపద 9

మద్రాసు-ఎ

ప్రసారము I
416.7 మీ (720 కిలోసై)

6-45 మంగళగానము
6-50 భక్తిప్పాడల్‌గళ్
7-00 అరుళ్‌వాక్కు ... ంతర్గత వచనం
7-05 ... గీతం
7-10 నేటికార్యక్రమ వివరణ, వాతావరణ సూచన (తమిళము)
7-15 తమిళములో వార్తలు
7-30* లక్ష్మి అర్జునన్
8-00 మధురగీతం†
8-15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
416.7 మీ (720 కిలోసై)

1-00 కదంబం†
1-30 గానమంజరి†
1-40 హిందీలో వార్తలు
1-50 వాతావరణ సూచన గీతమంజరి†
2-00 తమిళంలో వార్తలు
2-10 వాద్యగోష్ఠి
2-25 ఇంద్రా వెంకటరత్నం
3-00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III
416.7 మీ (720 కిలోసై)

5-30 పెంజి లక్ష్మయ్య: వేణువు
6-05 ప్రాంతీయ శెయిదిగళ్
6-15 శెయిది కురిప్పుగళ్
6-20 గ్రామస్థులకు (తమిళము) (తిరుచ్చినుండి రిలే)
(7-00 నుండి 7-15 వరకు షార్ట్‌వేవ్‌పై గూడా)
7-15 తమిళములో వార్తలు
7-30* కె. వి. కృష్ణన్ చిత్తూరు గోపాలకృష్ణన్. వయొలిన్ కోయంబత్తూరు ఎన్ రామస్వామి
8-30 Radio News Reel (relay from Delhi
8-40 వాద్యకదంబం: విజయవిద్వాంసులు
(8-30 నుండి 10-30 వరకు షార్ట్‌వేవ్‌పై గూడా)
9-00 చిత్రగానం†
9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము రమేష్ ప్రేమ్ కిశోరీ అమోంకర్ (ఢిల్లీనుండి రిలే
11-00 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి

మద్రాసు బి

ఉ॥ ప్రసారము I
211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

6-40 ఆంగ్లంలో వార్తలు
6-45 మద్రాస్ ఎ వలె
7-00 తెలుగులో వార్తలు**
7-15 సుప్రభాతం సంస్కృత కార్యక్రమము
7-30 మద్రాస్ ఎ వలె
8-00 ఆంగ్లములో వార్తలు
8-15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
211.3 మీ (1420 కిలోసై)
41.90 మీ (7160 కిలోసై)

1-00 మద్రాస్ ఎ వలె
1-30 ఆంగ్లములో వార్తలు
1-40 గీతమంజరి†
1-50 తెలుగులో వార్తలు**
2-00 ప్రసార సమాప్తి

ప్రసారము II (తరువాయి)

3-30 ముత్తుక్కువియరల్ పిల్లలకు (తమిళము)
4-20 For Children
5-00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III
211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

5-30 పాశ్చాత్య సంగీతము†
6-00 ఆంగ్లములో వార్తలు
6-05 మద్రాస్ ఎ వలె
6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆం ం)
6-30 కార్యక్రమ వివరణ (తమిళం)
6-35 పెంజి లక్ష్మయ్య: వేణువు
7-00 తెలుగులో వార్తలు**
7-15 సంగీతమాల†
7-30 నాటిక (తమిళం)
8-30 లక్ష్మి అర్జునన్
8-55 Topic for today
9.00 ఆంగ్లమున వార్తలు
9-15 India and the Drago

బెంగుళూరు

491.8 మీ (610 కిలోసై)

ఉ॥ ప్రసారము I

6-30* సుప్రభాత, వినాయకదీప్తి కార్యక్రమ వివరణ
6-45 వార్తావివరణ
6-50 గీతారాధన
7-05 రాష్ట్రవందన
7-15 రాజం శేషాద్రి
7-45 కన్నడములో వార్తలు
8-00 ఆంగ్లములో వార్తలు
8-15 వందేమాతరం రూపకం
8-30 ...
8-35 ఎస్ ...
8-45* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12-00* సరోజినీ సుందరేశన్
12-30 రాజగీత్
1-10 కన్నడమున వార్తలు
1-20 బృందగాన
1-30 ఆంగ్లమున వార్తలు
1-40 హిందీలో వార్తలు
1-50 ఎ కె ... వు†
2-00* వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

6-00 ఆంగ్లమున వార్తలు
6-05 ప్రాంతీయ వార్తలు, వాతావరణ సూచన (ఆంగ్లం)
6-10 వయొలిన్†
6-20 మిశ్రమాధుర్య†
6-35 ప్రదేశసమాచార
6-45 గ్రామస్థులకు
7-45 కన్నడము వార్తలు
8-00 రాజం శేషాద్రి
8-30 Radio News Reel
8-45 గానసుధ†
8-55 Topic for today
9-00 ఆంగ్లములో వార్తలు
9-30 'Immortal Dreamer' feature 'Pilgrims progress' in Commemoration of the 275th Birth anniversary of John Bunyan produced by V. Balasundaram
9-15 275 Birth anniversary of John Burnyan talk by S. Srinivasa Rao
9-25 వాద్య సంగీతము
9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే)
10-00 పాశ్చాత్య సంగీతం**
11-00 ఆంగ్లంలో వార్తలు
11-05 వాతావరణ సూచన జనగణమన. ప్రసార సమాప్తి

మద్రాస్-సి

193.5 మీ (1550 కిలోసై)
వివిధ భారతి (రిలే)
(వివరాలు 2 వ పేజీ
*షార్ట్‌వేవ్‌పై గూడా
**311 3 మీటర్లపై మాత్రమే

తిరుచ్చి

319.1 మీ (940 కిలోసై)

ఉ॥ ప్రసారము I

6-40 ఆంగ్లములో వార్తలు
6-45 మంగళగానం
6-50 భక్తిగీతాలు
7-00 మద్రాస్ వలె
7-10 కార్యక్రమ వివరణ
7-15 తమిళంలో వార్తలు
7-30 ఇశై కదంబం
7-55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం)
8-00 ఆంగ్లములో వార్తలు
8-15* ప్రసార సమాప్తి

మ ప్రసారం II

1-00* పిల్లలకు
1-20 కదంబం†
1-40 హిందీలో వార్తలు
1-50 వాద్య సంగీతం†
2-00 తమిళములో వార్తలు
2-10 ఇశైక్కోవై: ఎ. బాలసుబ్రహ్మణ్యం
2-45 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5-15* చిత్రగానం†
5-45 వాద్య సంగీతం
6-00 స్థానిక ప్రకటనలు
6-05 ప్రాంతీయ వార్తలు
6-15 మద్రాస్ ఎ వలె
6-20 గ్రామస్థులకు
7-15 తమిళములో వార్తలు
7-30 మద్రాస్ బి వలె
8-30 ఢిల్లీనుండి రిలే
8-40 దేశభక్తి పాటలు
8-55 Topic for today
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 ఇశైక్కోవై సార గి
9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే)
11-00 ప్రసార సమాప్తి

* సమయసూచన † గ్రామఫోన్ రికార్డు § స్టూడియో రికార్డింగ్

శనివారం ఆగస్టు 31

హైదరాబాద్-ఎ

ఉ॥ ప్రసారము I

405.4 మీ (740 కిలోసైకిల్స్)

6-30* సుప్రభాత్
కార్యక్రమ వివరణ
6-45 భక్తిరంజని
(విజయవాడనుండి రిలే)
6-55 సూక్తి ముక్తావళి
7-00 తెలుగులో వార్తలు
7-15 విరామ సంగీతం
7-20 సంగీత శిక్షణ
7-30 సంగీత రూపకములనుండి
పాటలు
ఏనాడి పోడుగునా
7-45 దేశభక్తి పాటలు (హిందీ)
8-00 ఇంగ్లీషులో వార్తలు
8-15 విజయవాడ వలె
9-00* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12-30* కార్మికుల కార్యక్రమము
భక్తిగీతాలు
వార్తావాహిని
సినీగీతి†
1-00 రేడియో కళాగారం
(విజయవాడనుండి రిలే)
1-30 లలిత సంగీతం :
ఏ. సీత
ఏ. సత్యవతి
జి. వైదేహి
1-40 హిందీలో వార్తలు
1-50 తెలుగులో వార్తలు
2-00 హైదరాబాద్ బి వలె
2-10 ఉర్దూలో వార్తలు
2-20 హైదరాబాద్ బి వలె
2-30* ప్రసార సమాప్తి

ప్రసారము III

3-30 బాలానందం
పిల్లల కార్యక్రమము
దారంటో
లటుకు-చిటుకు
(2వ భాగము)
మావయ్య గాంధీ పెట్టె
మీ సకపకలు
4-00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

6-00* స్థానిక ప్రకటనలు
6-05 ప్రాంతీయ వార్తలు
6-15 ప్రస్తుతాంశం
6-20 సవరన్
ఉర్దూలో కార్యక్రమము
7-00 తెలుగులో వార్తలు
7-15 నాట్†
7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు
(ఉర్దూ)
7-30 హైదరాబాద్ బి వలె
7-45 యాత్రికుని ప్రస్థానం
రూపకం
(జాన్ బనియన్ పిల్‌గ్రిమ్స్
ప్రోగ్రెస్ ఆధారంగా)
రచన: దేవులపల్లి వెంకట
కృష్ణశాస్త్రి
8-00 కిరాత్ బార్ అర్జున్ కా
సంగ్రామ్-భారవి పై
ప్రసంగం (హిందీ)
జగన్నాధ్ విద్యాలంకార్
8-15 State Develpment
Forum
Technical Education
during emergency
8-30 Radio News Reel
(relay from Delhi)
8-40 విరామసంగీతం
8-45 పరిచయ పత్రం
8-55 Topic for today
9-00 ఇంగ్లీషులో వార్తలు
9-15 ఉర్దూలో వార్తలు
9-30 అఖిలభారత సంగీత
కార్యక్రమము
రమేష్ ప్రేమ్
కిశోర్ అమోంకర్
(ఢిల్లీనుండి రిలే)
11-05 వాతావరణ సూచన,
జనగణమన,
ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

కడప

252·1 మీ (1190 కిలోసైకిల్స్)

ఉ॥ ప్రసారము I

89.42 మీ (3355 కిలోసైకిల్స్)

6-30* హైదరాబాద్ ఎ వలె
7-45 ప్రసార సమాప్తి

ప్రసారము I (తరువాయి)

49·02 మీ (6120 కిలోసైకిల్స్)

8-00 హైదరాబాద్ ఎ వలె
9-00* ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిల్స్)

ఉ॥ ప్రసారం I

6-30* శుభోదయం
6-35 ప్రసార విశేషాలు
6-45 భక్తిరంజని:
శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం
6-55 సూక్తిసుధావళి
7-00 తెలుగులో వార్తలు
7-15 నేటి విశేషం
7-20 సంగీత శిక్షణ
7-30 వాద్య బృందం
8-00 ఇంగ్లీషులో వార్తలు
8-15 దేశభక్తి గేయాలు
8-30 ఎస్. ఆర్. జానకిరామన్
9-00 ప్రసారసమాప్తి

మ॥ ప్రసారము II

12-30* కార్మికుల కార్యక్రమము
(హైదరాబాద్‌నుండి రిలే)

మ॥ ప్రసారము II

42.02 మీ (7140 కిలోసైకిల్స్)

12-30* హైదరాబాద్ ఎ వలె
2-00 వాతావరణ సూచన,
వేణువు, క్లారినెట్:
విలయవిన్యాసము
2-30* ప్రసార సమాప్తి

ప్రసారము III

3-30 హైదరాబాద్ ఎ వలె
4-00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

60 12 మీ (4990 కిలోసైకిల్స్)

6-00* హైదరాబాద్ ఎ వలె
6-20 గ్రామస్థుల కార్యక్రమము
7-00 తెలుగులో వార్తలు
7-15 గ్రామస్థుల కార్యక్రమము
7-30 ప్రసంగము
(విజయవాడనుండి రిలే)
7-40 విరామ సంగీతం
7-45 హైదరాబాద్ ఎ వలె
8-00 జయవిజ్ఞానము
8-15 హైదరాబాద్ ఎ వలె
9-15 India and the Dragon
9-25 విరామ సంగీతం
9-30 హైదరాబాద్ ఎ వలె
11-05 వాతావరణ సూచన,
జనగణమన,
ప్రసార సమాప్తి

1-00 రేడియో కళాగారం
కదంబ కార్యక్రమము
1-30 భారతదేశము: చైనా దురాక్రమణ
1-40 హిందీలో వార్తలు
1-50 తెలుగులో వార్తలు
2-00 వాతావరణ సూచన,
బొమ్మరిల్లు
పిల్లల కార్యక్రమము
తారంగం దారంగం
కలిసి పాడుదామా
జానపద కథ – నాటిక
ఆట పాటలు
సమాచారం
అవీ ఇవీ
పెంపు
3-00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

6-00* స్థానిక ప్రకటనలు
6-05 ప్రాంతీయ వార్తలు
6-20 గ్రామస్థుల కార్యక్రమము
పిలాట సేవ
పశు సంరక్షణ
వాస్తవిక చిత్రణ
ప్రకటనలు, ధరలు, వాతావరణం
7-00 తెలుగులో వార్తలు
7-15 గ్రామస్థుల కార్యక్రమము
బావగారి కబుర్లు
7-30 దేశభక్తుడు కొండా
వెంకటప్పయ్య
ప్రసంగం
7-40 విరామ సంగీతం
7-45 యాత్రికుని ప్రస్థానం
రూపకం
(హైదరాబాద్‌నుండి రిలే)
8-00 జల్దీ సంగీతము†
8-15 Development fourm
Discussion
(relay from Hyderabad)
8-30 Radio News Reel
(relay from Delhi)
8-40 లలిత సంగీతము†
8-55 Topic for today
9-00 ఇంగ్లీషులో వార్తలు
9-15 India and the Dragon
9-25 జలపాతం
9-30 అఖిలభారత సంగీత
కార్యక్రమము
రమేష్ ప్రేమ్
కిశోరి అమోంకర్
(ఢిల్లీ నుండి రిలే)
11-00 ఇంగ్లీషులో వార్తలు
11-05 వాతావరణసూచన
జనగణమన, ప్రసార సమాప్తి

* సమయసూచన † గ్రామఫోన్ రికార్డ్ ‡ స్టూడియో రికార్డింగ్

అరవింద ఘోష్

మోటూరి సత్యనారాయణ

గత శతాబ్దంలో ప్రపంచము చూచిన మహానాయకులలో యోగి అరవిందుడు ఉచ్చకోటికి చెందినవాడు అరవిందుడు దర్శన శాస్త్రవేత్తయేకాక గొప్ప విజ్ఞాన వేత్త ప్రాక్పశ్చిమ దృష్టిపథాల రెండిటిని కూలంకషంగా చర్చించి యీ రెంటిని సమన్వయ పరచిన మేధావి. పాశ్చాత్య విజ్ఞానాన్ని పరిపూర్ణంగా అర్థంచేసుకొని ప్రాచ్యపరిజ్ఞానకాంతి పుంజాలలో మునిగి తేలిన మహాతపస్వి. మనుష్యుని యొక్క మనోవికాసము కేవలము వయ్యక్తికమైన దేశకాల నిర్బంధనమైనదని, మనుష్యుని లక్ష్యము జీవన్ముక్తియే కాక జీవనోపాధిలోపరిగెత్తిపోయే మహాయాన ప్రస్థానమని, లోకానికి తెలియచెప్పిన ఆచార్య పురుషుడు. మానవుడు సామాజిక జీవనపరిధులను దాటి విశ్వవ్యాపక జీవనములో ప్రవేశించి తన జీవితాన్ని దివ్యతమముగాను దైవీసంపత్పూర్ణముగాను చేసుకొనుటకు వీలగుననీ, యేతత్ లక్ష్యసిద్ధికై రాదగు బాటలను చూపి చూపిన మార్గదర్శి ఆ బాటలలో నడిచి, నడిపిన రథసారథి. మానవుడు తన సహజ దైవిక సంపత్తి నెరిగి దాని సాన్నిధ్యములోను సంపర్కములోను మానసిక శారీరక భావసంపత్తులను నిర్ణయించు శక్తులను ప్రేరేపింపజేయు రహస్యముల నెరిగిన శాస్త్రవేత్త ఇట్టి శక్తులను అరవిందుడు సంపాదించుటకు ముఖ్యకారణము ఆయనకు జన్మతః కలిగిన బుద్ధి ప్రతిభయేకాక పాశ్చాత్య ప్రాచ్య శాస్త్ర పరిజ్ఞానప్రభావంకూడా ఆయన తన జీవితాన్ని దైవిక శక్తులతో అనుసంధానించి మానసిక భావవినాద తంతులతో మేళవించి పూర్ణయోగాభ్యాసముతో ప్రాచీన భారత విజ్ఞానాన్ని పునరుజ్జీవింపచేశారు. ఆయన దర్శించింది యోగసంగమం. తాను నిర్ణయించిన యోగత్రివేణిలో జ్ఞానము, ప్రేమ, కర్మలను జోడించారు. ఈ యోగత్రివేణి ద్వారా నిర్వికారులై నిరంతరం దైవతత్వాన్నిద్యావిన్ని సంపాదించడం కోసరం ప్రయత్నించి కృతకృత్యులైనారు. 20వ శతాబ్దంలో భారత దేశం, ప్రపంచానికి సంబంధించిన మహామానవుల్లోను, మహాయోగుల్లోను అరవింద మహాయోగి ప్రథమ తరగతికి చెందినవారు.

యుగప్రవక్త

అరవిందుడు కూడ గొప్ప యుగప్రవక్తలలో నొకడు. యుగప్రవక్త జన్మించడానికి అనివార్య కారణాలు వుండితీరు నని భారతీయుల నమ్మకం. ఈ కారణాలు దైవికముగా వుండడమేకాకుండా చారిత్రికములుగా కూడా వుండడం సహజమే. అరవిందుని మనోవికాసానికి ప్రగతి పూర్ణమైన శక్తి సంపత్తికి యిట్టి కారణాలు కలవు. ఆయన జన్మించిన 1872 మొదలు ఆయన జీవితాంతము వరకు భారతదేశములో ఒక మహామంథనము జరుగుతూ వచ్చినది. రాజకీయ, విద్యా, మత సంఘసంస్కార రంగాలలో జరిగిన మార్పులు, మహావిప్లవాలు ఈ మహాయోగిని స్పృశించక పోలేదు వెల్లువలై పారుతూ వచ్చిన పాశ్చాత్య విజ్ఞాన ప్రవాహాల్లో తాను మునిగితేలుతున్నప్పుడు హిమాలయంవలె నిశ్చలమై, నిర్మలమైన భారతీయ విజ్ఞాన మూర్తులను ఆయన సందర్శించి నప్పుడు జీవన్ముక్తి కొరకు ఉత్తమ విజ్ఞాన లబ్ధికొరకు తాను నిరంతర పరిశ్రమ చేస్తూవచ్చాడు అరవిందుడి తండ్రి కృష్ణధనఘోష్ గొప్పడాక్టర్. పాశ్చాత్యదేశంలో వైద్య విద్య నభ్యసించిన వైద్యనిష్ణాత పాశ్చాత్యసంస్కృతిలో నమ్మకం కలిగిన సంఘసంస్కారి ఆయన యిల్లు భారతీయ, పాశ్చాత్య విజ్ఞానవేత్తలకు కూడలిగాయుండెడిది. బాల్యకాలములోనే అరవిందునికి ప్రాచ్య, పాశ్చాత్య విద్యావేత్తల యొక్క సంపర్కం సులభంగా లభించినది.

సాహిత్య తపస్వి

ఆయన శిశుజీవితం డార్జిలింగులోను, బాల్యజీవితం ఇంగ్లండులోను గడిచింది. ఆయన తన కౌమారదశలోనే గ్రీకు, లాటిన్ భాషలను అభ్యసించి ఆ భాషలో కవిత్వం వ్రాసేవారు, కేంబ్రిడ్జిలో విద్యార్థి వేతనంపొంది ఐ. సి. యస్. పరీక్షకు హాజరయ్యారు.



డా॥ పి, పి, రామస్వామి అయ్యర్ : ప్రసంగం.(ఆంగ్లం)
"చైనాలో విద్యానిధానము"
(అఖిలభారత ప్రసంగ కార్యక్రమము, అగస్టు 28)

ఈ పరీక్షలో ఆరితేరడమే కాకుండా కఠిన తమ భాషలైన గ్రీక్, లాటిన్ భాషలోను ఇంగ్లీషు భాషలోను మధురతమమైన కవిత్వం చెప్పగలిగేవారు. ఒక సంవత్సరము తన కవిత్వంతో మెప్పించి కింగ్స్ కాలేజిలోని బహుమతులన్నిటినీ తానే సంపాదించాడు. 1879 లో ఇంగ్లాండు వెళ్ళిన అరవిందుడు పూర్తిగా 14 సంవత్సరములు ఇంగ్లాండులో గడిపి మాతృభూమికి తిరిగివచ్చి 1906 వరకు బరోడాలో అధ్యాపకులుగా వున్నారు. సాహిత్యసముచ్ఛతములైన గ్రీకు లాటిన్ భాషల్లోను ఇంగ్లీషు భాషలోను సంపాదించిన వైదుష్యం ఆయన్ని ఉత్తమోత్తమ సాహిత్య వేత్తగాను సాహిత్య తపస్విగాను తయారు చేసింది.

ఆదర్శ ప్రతిమూర్తి

మాతృభూమికి తిరిగి వచ్చిన తరువాత తన దేశ ప్రాచీన వైభవము అప్పటి దారిద్ర్యము ఆయన దృష్టినాకర్షించినది. తాను తన మాతృభూమిపట్ల చేయవలసిన ధర్మం స్ఫురణకు వచ్చినది. స్వధర్మే నిధనం శ్రేయః అనే ఆర్యోక్తిని పరిగణించి అప్పుడు దేశవ్యాప్తముగానున్న రాజకీయ హోమగుండములో దూకేడు. ఆర్థిక రాజకీయ రంగాలలో స్వాతంత్ర్యం సంపాదించడం మాత్రమే ఈయన వుద్దేశం కాదు. విశ్వజనీనమైన మానవసౌహార్ద్రానికి ఆధార భూతమైన మానవ వికాసానికి తోడ్పడేసంపదనాన్ని వ్యాపింపజేయడం ఆధారభూత సత్యాన్ని అన్వేషించి మానవ ఉన్మత్తి మానవునియొక్క సంఘభూతశక్తుల అభివృద్ధికి దారిచూపే నూతన పునరుజ్జీవనానికి తనకార్యక్రమాలను ప్రాతిపదికలుగా తయారు చేసుకొన్నారు. వందేమాతరోద్యమములో వందేమాతరం పత్రికకు తాను సంపాదకుడుగా నుండి చూపిన ప్రతిభ అనుపమానము.


తన సహజవైదుష్యం సంపత్తుల వలన దృఢతను సంకల్పసిద్ధి చేయ వలసిన సేవాత్యాగ లవల్లను అరవిందుడు భారతీయ నాయకులలో అగ్రగణ్యుడు కావడమే కాకుండా ఒక ఆదర్శ ప్రతిమూర్తిగా తయారయ్యాడు. దేశభక్తాగ్రగణ్యులైన శ్రీ చిత్తరంజన్ దాసు సహకారంతో ఆయన చేసిన ప్రజాసామ్య లక్ష్యనిర్వచనం ప్రజాసామ్య లక్ష్యసిద్ధికి తాను తన సహచరులు చూపిన త్యాగనిరతి తనమహోన్నత ఫలితంగా దేశానికి చూపిన తత్వదృష్టి జాతీయ ధర్మసాక్షాత్కారం జాతీయోద్యమానికి శాశ్వత రాచబాట నేర్పరచినవి.

చిత్తరంజనుడి వాక్యాలు

శ్రీ చిత్తరంజనదాసు అరవిందుని గూర్చి న్యాయస్థానంలో పలికిన వాక్యములు సార్థక వాక్యాలు. ఆయన ఇలా అన్నారు. అరవిందుడు చేసిన ఆందోళనం కల్లోలం వాద సంఘర్షణ సమసిపోయిన తరువాత ఆయన జీవితము ముగిసిపోయిన తరువాత, ఆయన జాతీయ జీవితానికి వాగ్గేయకారకుడుగాను జాతీయత్వానికి ప్రవక్తగాను విశ్వమానవభాతృత్వానికి సందేశవాహకుడుగాను పరిగణింపబడుతాడు. ఆయన వ్రాతలు మాటలు భారతదేశములోనేకాకుండా దశదిశలను నిరంతరం ప్రతిధ్వనిస్తుంటాయి. చిత్తరంజను డీమాటలను చెప్పి సుమారు 60 ఏళ్ళయినది. నాటినుండి నేటివరకు యీ మాటలలోనున్న సత్యం దృఢపడుతూ వచ్చిందనే చెప్పాలి.



మహారాజపురం విశ్వనాథ అయ్యర్
(బెంగుళూర్ ఆగష్టు 25)



బి. దా. కనక లింగేశ్వరరావు
నిర్వహణ-నాటిక-వీరపూజ
(విజయవాడ, ఆగష్టు 19)



సులోచనా పట్టాభిరామన్
(మద్రాస్, ఆగష్టు 25)


జైల్లో దొరికింది

ఆయన అలీపూర్ జైలులో ఉండగా భారతీయ సారస్వతాన్ని అభ్యసించే అవకాశం కలిగింది. భారతీయ సారస్వతంలో ఆయనకు బౌద్ధిక విజ్ఞాన లబ్ధివలన పరితృప్తికలగడమే కాకుండా జీవితం, ప్రకృతి, మానవుని అంతర్నిహితశాశ్వతశక్తుల సాక్షాత్కారంకూడా లభించింది. అలీపూర్ కారాగారంలో తనతోఉండిన మనుష్యుల సహజ భ్రాతృత్వం, శక్తి సంపన్నత, భావనమైక్యత చూచి అజ్ఞానమనే ఏకారణజనితములైన దౌర్బల్యాలన్ని గమనించి, మానవోద్ధానానికి కావలసిన పరికరాలని ఆయన సమకూర్చుకున్నారు. ప్రపంచ పరివ్యాప్తమైన భారతీయ జనితమైన శాశ్వతమైన విశ్వసందేశానికి కావలసిన సామగ్రి ఆయనకు జైల్లో దొరికింది. భారతదేశం మానవ అభ్యుత్థానానికే మళ్లీ ఇప్పుడు పాటుపడుతూ వచ్చిందని, యికముందుకూడా భారతదేశపు లక్ష్యం. ఆదేవిధంగా వుండాలని సంకల్పించుకున్నారు. ఈనూతన దృష్టి వెలుగున నూతనఅనుభవం యొక్క మరుగున రాజకీయాల్లో నుండి వెనుతిరిగి స్వరాష్ట్రాన్నుంచి తప్పుకొని జీవితాన్ని తన సంకల్పసిద్ధికై సమర్పించడానికి దక్షిణాపథం చేరాడు. ఆయన తన జీవితాంతంవరకు దక్షిణాపథంలో పాండుచ్చేరి పట్టణంలోనివసించి ప్రపంచవ్యాపకంగా తన సందేశ వాక్కును ప్రతిధ్వనింప చేసాడు.


అరవిందాశ్రమ సాధకుల లక్ష్యం

పాండుచ్చేరిలోని అరవిందాశ్రమం ప్రపంచ ప్రఖ్యాతిచెందినది. ఈఆశ్రమం అరవిందునికి అరవిందుని అనుచరులకు తపోభూమిగా పరిగణింపబడింది. వేరు వేరు దేశాలనుండి వచ్చిన వివిధ సంస్కృతులకు నాగరికతలకు చెందిన శిష్యసముదాయాలతో పరివేష్టితుడై అరవిందుడు తన తన జీవితలక్ష్యసిద్ధికై ఆశ్రమాన్నొక సాధనా కేంద్రంగా రూపొందించాడు. తన స్వానుభవంవలన శిష్యవర్గంయొక్క సాధనాఫలితంగాను కలిగిన తన పరిణామాన్ని ప్రపంచానికిసాహిత్యంద్వారా ప్రకాశింపచేశాడు. పాండిచ్చేరిలో తను గడపిన 40 ఏళ్ళ జీవితంలో తన ఆత్మిక క్షేత్రాలలోను, సాహిత్యరంగంలోను ప్రపంచదృష్టిని ఆకర్షించాడు. సాధారణ మనోదృష్టికి అగోచరమైన, బుద్ధికి అతీతమైన యెన్నో విషయాలను తన అనుభవంద్వారా పరిగ్రహించి ప్రపంచానికి చాటాడు. బుద్ధి, జీవితం, పదార్థం, ఈమూడిటికి మించిన శక్తి విశ్వవ్యాప్తమై కలదని తీవ్రసాధనం నిరంతర పరిశ్రమ ద్వారా లక్ష్యం కాగలదని ఆయన స్వానుభవంద్వారా చెప్పగలిగాడు. మనస్సు, భావనాగ్రస్తమైన మనస్సు, ఆకర్షించే పదార్థాలు యీ రెంటిని నిర్జించే శక్తి మానవునికవసరమని, అట్టి శక్తి మనుష్యుడు సంపాదించగలడని ఆయన నమ్మకం. ప్రేమప్లావితమైన, అఖండమైన అంతర్నిహితమైన సమస్థిత జీవన ప్రవంతి సమాజ జనితమైన బహిర్వ్యాపారాలకు లొంగని స్థిరత్వాన్ని తాను సంపాదించి ఇతరులకు అందచేశాడు. ఆయన దర్శనభాగ్యం వల్లనే ఎంతోమంది తాము తరించినట్లుగా భావిస్తూ వున్నారు. పకుల్యమైన జీవితంలో నుంచి ప్రకృతిద్వారా మనకు లభించిన జ్ఞానవిజ్ఞాన సాధనాలతో దివ్యత్వాన్ని ఈశ్వర సాక్షాత్కారాన్ని పొందవలసిన ధర్మాలని గుర్తించి మానవులకు బోధించాడు. ఆస్తిక్యం ద్వారా యోగవిద్య నాధారభూతంగాచేసుకొని బ్రహ్మైక్యం కాగలిగిన జీవితాన్ని సాధించి తత్ప్రకారాలని వుద్బోధించాడు. సాధారణ మనోవ్యాపారాలద్వారా సత్, చిత్ ఆనందాలని పొందగలిగే దివ్యదృష్టిని సంపాదించగలిగిన విధానాలని ఆయన కనిపెట్టాడు. ఈసత్, చిత్ ఆనందమే దివ్యజీవన ప్రవంతి! ఆధారభూమి అరవిందాశ్రమములోని సాధకుల అందరిలక్ష్యం ఆధారభూమియొక్క లబ్ధి.

మానవజీవితంలోముఖ్యమైన సమస్య అతని బంధనాలు. ఈ బంధనాలకి కారణం మనోవికా



సత్యం శంకరమంచి
రచన: "జయభేరి"-రూపకం
(హైదరాబాద్, ఆగస్టు 28)



జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం:
రాగం, తానం, పల్లవి
(మద్రాస్, ఆగస్టు 22)

రాలు. ఈ మనోవికారంలోనుంచి తప్పించి పూర్ణవ్యక్తిత్వాన్ని పొందగలిగిన మార్గమే అరవిందుడు చూపిన త్రోవ. సమభావంతో సమైక్యతతో సాటిమానవులతో సమస్థితి సంపాదించటం మానవుని లక్ష్యం. ఈ లక్ష్యసిద్ధికోసం అనాదికాలం నుండి ఋషులు, మునులు తమ అనుభవాన్ని ప్రపంచానికిస్తూ వచ్చారు. యోగి అరవిందుని పద్ధతి ప్రకారము జీవన్ముక్తికొరకు వనవాసంచేయవలసిన అవసరంలేదు మనుష్యుల మధ్యనుండి మమతను వర్జించడం దుస్సాధ్యమైనమా పూర్ణప్రయోజనకారి సుఖదుఃఖాలకి కారణహేతువైన ద్వంద్వభావాన్ని ఈర్ష్యాద్వేషాన్ని రేకెత్తించే మమత నిర్మలప్రేమకు శత్రువు ఇట్టి మమతను మనుష్యుడు పరికరంగా వుపయోగించుకొని దాని మార్గ సంశీలనం చేసుకొని నిర్మల ప్రేమతో అట్టిమమతను మార్చి కౌగలిగితే మానవత్వంలోనుండి దివ్యత్వంలోకి ప్రవేశించగలుగుతాడు. ఈ దివ్యత్వం లోనికి తప్పక ప్రవేశించగలమనే దృఢ నమ్మకమే కార్యతత్పరతను ప్రేరేపిస్తుంది, సమాజ జీవితమైన, వికారపూర్ణమైన వ్యక్తిత్వాన్ని ఈశ్వర సమర్పణం చేస్తేనేకాని సాధకుడు ఈశ్వర సాన్నిధ్యం సంపాదించలేడు.

ఈ కార్యతత్పరతను ప్రేరేపించే ఆదిశక్తి, మాతృశక్తి, మాతృశక్తియొక్కదయ ద్వారా యోగసిద్ధి సాధ్యమవుతుంది. అరవిందుడు ఒక మహావిప్లవకారి. తత్వవిజ్ఞాన రంగాలో ఆయన గొప్ప విప్లవాన్ని ప్రవేశపెట్టాడు. మనమల్లా అంతర్నిహితమైన శక్తులు విజృంభించినప్పుడు ఆ శక్తులను ఉత్తమమార్గాలో నడిపింపచేయునతడు. ప్రపంచంలో ఏ భేదాలు తగ్గిభిన్నత్వంలోనుండి ఏకత్వం, ద్వేషానికి బదులుగా ప్రేమకు అసత్యానికి బదులు సత్యం బానిసత్వానికి బదులు స్వాతంత్ర్యం మరణానికి బదులు అమరత్వం కలుగుతాయని ఆయన నమ్మకం. భౌతిక ధర్మజ్ఞాన సమన్వయాలు ఈ కొత్తలక్ష్యాలకి దారితీస్తున్నయని ఆయన విశ్వాసం.

మనస్సంయమం

మనోవిజయానికి అరవిందుని దృష్టిప్రకారం శోధన్సు ముఖ్యమైంది కాదు. మనోవికారాలను నిర్జించి ఈశ్వరత్వాన్ని సాధించాలంటే మాలిన్యరహితమైన ప్రేమ అవసరం. మనస్సంయమమే అట్టి ప్రేమకు జనని.

గత 100 సంవత్సరాలలోను అరవిందుని మించిన మహాయోగి పుట్టలేదు. ఆయన మన పెద్దలలో అందరికంటె పెద్ద. ఆయనకు ఆయనయే సాటి.

నీ బలమే
నీ జాతి బలము

భారత వీరా

రచన: అప్పాజీ

ఓ భారత వీరా లేవోయి
ప్రమాదం ముంచు కొస్తుందోయి
ఓ శౌర్య ధీరా రావోయి
దేశం నిన్నే పిలుస్తుందోయి....

ధీర శూర వీర పరాక్రమాలతో
రణరంగాన కేగాలోయి
వీరునిలా ముందుకు సాగాలోయి
పరమశివునిలా పోరాలోయి....

చైనా ముష్కరుల దురాగతాలను
ధైర్యముతో నెదిరించాలోయి
దాటిగ దుర్మార్గుల నంచాలోయి
పొలిమేరల నరికు తరమాలోయి....

ఎత్తుకు పైఎత్తులు వేయాలోయి
చైనా కుట్టు కుత్తులను త్రెంచాలోయి
దగాకోరులను దునమాలోయి
క్రూరులను ఖండించాలోయి....

దేశంలో ప్రవేశించిన చిమ్మ చీకట్లను
శౌర్యంతో చీల్చి చెండాడాలోయి
విజయమనే వెలుగును నింపాలోయి
కీరమూ ప్రజాదరణ గావించాలోయి....

జవహరుని పంచశీల సూత్రాలను
జగతికి చాటాలోయి
యుగ యుగాలు మన దేశపు ఖ్యాతి
దిగ దిగంతాల చాటాలోయి....



ఎస్. పి. రామూ, ఎస్. పి. శారద
(మద్రాస్, ఆగస్టు 24)

వాగ్గేయకారుల కృతులలో సాహిత్యగౌరవం : క్షేత్రయ్య

వేటూరి ఆనందమూర్తి

జ్ఞా. వరదుల తదనంతరమూ, శైవుల వచనాలలోను, వైష్ణవుల వచనములలోనూ గీతాలలోనూ అంతర్లీనమై వర్తిల్లిన గేయరచన ఇంచుమించు పదిహేనో శతాబ్దిలో తాళ్ళపాకవారి చేతులలో మరింత [illegible] సంగీత లక్షణబద్ధమైన సంకీర్తనము అనే పేరున తెలుగు దేశంలో ప్రచారాన్ని పొందింది. ఆ సంకీర్తనము లేదా పదము అనేది పల్లవి చరణాలతో రాగ తాళ [illegible] మూడో నాలుగో ఎనిమిదో చరణాలతో వేదాంత విషయకమో, శృంగారమయమో అయినా భగవంతుని లీలా విభూతులను వ్యక్తపరచే గేయరూపమైన వాఙ్మయము. ఇట్టి వాగ్గేయ సంప్రదాయ రూపమైన గీతవాఙ్మయానికి తెలుగులో ఆద్యులు తాళ్ళపాక వాగ్గేయకారులే. తరువాత కాలపు తెలుగు వాగ్గేయకారులకూ, వారు వారు కల్పించిన సంప్రదాయాలకూ అన్నిటికీ మొట్టమొదట భిక్ష పెట్టినవారు కూడా వారే. వారి తరువాత పదిహేడో శతాబ్దిలో రామదాసు, క్షేత్రజ్ఞుడు, ఆ తరువాత త్యాగరాజు వాగ్గేయకారులై ఆ మార్గాన ప్రత్యేకమైన పద్ధతులను దారి తీశారు.

పద కర్త

ఇలా దేశీయతలో కొనసాగివచ్చే తాళ్ళపాకవారి సంకీర్తన ప్రవాహ వేగమునకు ఆది పాయలుగా అక్కడక్కడ విడివడి వచ్చి మరి కొన్ని చిన్న చిన్న దరువులతో ఆహ్లాదకమై, అమృతోపమానమై ఒప్పినది. పైన పేర్కొన్న వాగ్గేయకారులు మువ్వురూ ఆద్యులైన తాళ్ళపాకవారి పథమనుసరించే సంగీత రచన కావించినా, విశిష్టంగా ఆ రచనా మార్గాన వారు కావించిన సాధనను బట్టి చూస్తే తాళ్ళపాకవారి కవితలో మూర్తీభవించిన భక్తి, సంగీతములనే ధర్మములనే వారు తర్వాత వారు క్రమంగా ప్రత్యేకంగా పెంపొందించినట్లు తోస్తుంది. తాళ్ళపాక కవితారీతులు రామదాసు రచనల్లో ఆత్మనివేదనము, క్షేత్రజ్ఞుని పదాల్లో [illegible], త్యాగరాజు కీర్తనల్లో సంగీత పద్ధతి రూపొందించింది. ఈ పద్ధతులు మూడు మూడు విశిష్టములైన రీతులుగా వెలసినప్పటికీ, గమనిస్తే మనం ప్రత్యేకములైన పేర్లతోనే పేర్కొనబడిన తాళ్ళపాకవారి రచనలను ప్రాయికంగా మనం సంకీర్తనములనే పేరుతో పిలిచినా, ప్రత్యేకంగా భజన పద్ధతికి చెందిన రామదాసు రచనలను మాత్రం కీర్తనలని, అభినయ పద్ధతికి చెందిన క్షేత్రజ్ఞుని రచనలను పదాలనీ, సంగీత పద్ధతికి చెందిన త్యాగరాజు రచనలను కృతులనీ వేరుగానే పిలుచుకుంటున్నాము. రామదాసు కీర్తనల్లో భావమాధుర్యం [illegible] తన హృదయాన్ని [illegible] భక్తి తదాత్మ్యాన్ని [illegible] రచన చక్కగా [illegible] ఒదిగి, కదం త్రొక్కుతున్నట్లు వుంటుంది. త్యాగరాజు కృతులలో ధాతువుల కూర్పు ధాతువుల కన్నా ధాతువులై నాద సౌందర్యం వెలారుతూ, రచన రాగరంజితమై, పూవు పరిమళాన్ని వెదజల్లుతున్నట్లుగా భక్తి భావముల సౌందర్యాన్ని అందిస్తూ వుంటుంది. క్షేత్రయ్య ఈ రెండు మార్గాలకీ మధ్యమార్గంగా వచ్చిందే క్షేత్రజ్ఞుని రచన. అభినయ పద్ధతికి చెందిన ఈ పదాలలో ధాతువులతో మేళవించిన ధాతువులు [illegible] సర్వవ్యాప్తియైన [illegible] తెలియ చెప్పినట్లు ప్రణయ [illegible] రసాన్ని [illegible]. ఇక వాటి సంగీత [illegible] పోలికలు తిరిగి మెల్లగా చిక్కగా అల్లుకు పోయిన మాధుర్యం పలికే [illegible] గతిలో కొనసాగి [illegible] ఆ పున్నాగము [illegible] ఒక [illegible] వ్యక్తపరుస్తూ ఉంటుంది. [illegible] రాగం [illegible] అన్నీ కూడా [illegible] అభినయం కావటం [illegible] వుంటుంది. [illegible] చూడండి

అలిగితే భాగ్యమాయ మరేమి వాద
గలిగితే
తలిరు బోణిరో నావి తప్పులెంచ, పగలా
వా....
అరసొంపు మాటలాడే నాపై నేను
[illegible]
[illegible]
మోహము
అలిగి చూడదేమో దేశమున్నారు-వా
[illegible]
[illegible]
[illegible]
[illegible]
వా....
[illegible] భ్రమయించి
తప్పు వా....
[illegible]
[illegible]
[illegible]
నా తలిగితే....

లేని తెలుగులో ఇందు ప్రాచీనమైన [illegible] సాహిత్య [illegible] యోగ్యం [illegible] తాళ్ళపాక [illegible] కీర్తనలతోనే ఆరంభమైంది. [illegible] కృతులలో అపూర్వమై [illegible] యీ అభినయమే క్షేత్రయ్య పదాలలో పరిపూర్ణత కల్పించింది. అదే వాని ప్రత్యేకత. క్షేత్రయ్య [illegible] పదే అనుభవిస్తుంటేనే క్షేత్రయ్య పదాలు ఇక అభినయించి చూచుటకు [illegible] మరింత అందంగా వుంటుంది. [illegible] రసానుభూతిని సంధానించ చేయగలిగే [illegible] అందుకే గీతవాఙ్మయములో క్షేత్రయ్య పదాలకు అత్యుత్తమమైన స్థానం వున్నది. సాహిత్య పరమావధి నాటకంలో [illegible] గీతవాఙ్మయంలో పరాకాష్ఠను కొన్ని పదాలలోను, [illegible] మనం చూడగలము. రస [illegible] సాహిత్య [illegible] అంగీకరించి పట్టు పట్టే వాగ్గేయకారుల రచనలలో తాళ్ళపాకవారి తర్వాత క్షేత్రయ్య పదాలకన్నా ఆదరణ అందిన చేది సాహిత్య గౌరవము గల [illegible] కృతులు వేరేలేవని చెప్ప వచ్చును.

శృంగార పదాల విశిష్టత

అవి గేయ ప్రబంధము. అలాంటి [illegible] సాహిత్యము [illegible] రాగ తాళ సమన్వయం చేతనూ, ఆరోహణ [illegible] మాధుర్యం చేతనూ, [illegible] అర్థవాక్య విన్యాసం చేత మనస్సు [illegible] రసజ్ఞ [illegible] తన్మయులుగా చేస్తాయి. అందుకే సాహిత్యంలో ఏ ప్రక్రియకు లేని ప్రభావం, విలువ ఈ సంకీర్తన పద రచనా ప్రక్రియలకు కలిగింది. ప్రకృతిలో మానవులు [illegible] సాధారణంగా రాగ [illegible] దేనికో ఒక దానికి గాని, లేక ఒక్కొక్కప్పుడు రెంటికీ గాని లోనై సంతోషిస్తుంటారు. ఇందులో రాగభావం ఆపాత మధురమైనది, విరాగం అలాకాక కొంత కటువైనది. రాగం తాత్కాలిక సుఖము [illegible] కల్గించి [illegible] తాదాత్మ్యమనుభవానం దాన్ని చవి చూపితే, విరాగం చిత్త

ప్రతిక్షణమూ విలువైనది
దృఢనిశ్చయముతో కృషిచేయండి

సంస్కారమును కల్గించి ఆధ్యాత్మ భావన చేత అంతర ప్రకృతిలో అణగిన దశను చివి చూపుతుంది. రెంటికీ ఆనందానుభూతియే ధ్యేయమైనా ఒకటి లౌకిక మార్గాన్ని అనుసరిస్తుంది, మరొకటి అలౌకిక మార్గాన్ని అనుసరిస్తుంది. అంతే భేదం. అందుకే ఆనందానుభూతిని కల్గించే ఈ సంకీర్తనలు కూడా శృంగార సంకీర్తనలని ఆధ్యాత్మ సంకీర్తనలని రెండు విభాగాలుగా వున్నాయి. విరక్తి బుద్ధి కలుగని సాధారణులకు ఆధ్యాత్మ గీతాలు ఉన్మత్త ప్రలాపాలవుతాయి. అదే శృంగార గీతాలయితే మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి. అందుకే ఆధ్యాత్మగీతాల కన్నా శృంగార గీతాలంటే అందరి హృదయాలనూ ఆకర్షించే శక్తి ఎక్కువ. ఈ కారణం చేతనే లౌకికుల చిత్తములనే మత్తగజాలను వశం చేసుకోవడానికి వారి కర్మ కలుషితములు నరిపి పట్టుకోడానికి సమర్థులైన రచయితలు శృంగార గీత గానాన్నే సాధనాలన్నే ఎన్నుకుంటూ వుంటారు. అంటే రసవంతమైన శృంగారాన్ని లౌకిక స్థితి నుండి అలౌకికస్థితి కుద్ధరించి దివ్య శృంగారంగా మారుస్తారన్నమాట. ఈ దివ్య శృంగారమే నకిరన పద రచయితల కుపాదేయమైంది. దీనివల్ల పారమార్థిక చింత కలవారు మాత్రమే కాక లౌకికులు కూడా సమ్మోహితులై ఆనందార్ధితో ఓలలాడడానికి ఎక్కువ దోహదమైంది. క్షేత్రయ్య తన పద రచనలలో అవలంబించిన విధానమిదే. మోహన రాగంలో కూర్చిన ఈ పదంలోని భావం వినండి.

తెలిసెనిక నిన్ను తరలిపోయ నోయి
వగలాడ మువ్వగోపాల నా
సామి — తగి
గంధము పూసిన ఘనమైన జక
[illegible]
కదియున్న సొగసు కనుగొంటి
నోయి
నలుపుమన్న [illegible] పిల్లలు
అందమాయె కోయి అ [illegible]
— తగి

ఇందులో సఖీత్వాలు [illegible] కాలు [illegible] ఎన్నివచ్చినా భావం ఉదాత్తమై నాట్యంతో రాణిస్తాయి. నవభవించిన క్షేత్రజ్ఞుని దివ్య శృంగారానుభూతి మాత్రం దర్శనీయంగా వున్నది. ఇలాగే సౌరాష్ట్రిలో, 'ఇద్దరి వలగూడి ఎవరున్నారు తెల్పరా— ఒద్దికతో మనకలె సున్నారా మువ్వగోపాలా' అన్నదీ కథానలో, ఏమో కదమ్మా— ఇందుండి పోయి రామా యెనమ్మా- [illegible] అదివరాహ దేవతి కోడనైన చూడెనో ఏమో గదమ్మా అన్నదీ మొదలైన పదాలెన్నెన్నో యీరీతి శృంగారాది ముఖాలంకారాలుగా చూడవచ్చును. ఈ పదాలన్నీ బూతు పదాలని కొందరంటారు. కదిని చదివి తప్పు లెన్నేవారికి బూతుగానే తోచవచ్చునేమో గానీ— పదంలోని సాహిత్యాన్ని చక్కగా మననం చేసి, రాగభావాన్ని [illegible] పలికి, ఆ రేఖా చిత్రితమయ్యే లాగున అభినయం పట్టి ఆస్వాదిస్తున్నప్పుడు కళాకారుని కల్పన అందులో గోచరిస్తుంది గానీ బూతులు బుద్ధి లోకానికి రావేరావనుకుంటాము. క్షేత్రజ్ఞుడూ కేవల లౌకికుడుగా వుండే దశ కార్యాచరించినా క్రమంగా పరిణామం చెంది, నాయికగా మారిపోయి, శరణాగతిన చేసి తరించిన కవిత్వం. అందుకే ఆయన చిత్రించిన శృంగార రమణీయములైన అనేక అంశాలు, అనుభవానికి దగ్గరగా అందరినీ అచ్చుగొన్నాయి.

క్షేత్రయ్య శక్తి

అసలీ శృంగార విలసనం కూడా రెండు విధాలు. అందులో ఒకటి చేష్టా దర్శన శ్రవణ రూపమైనదొకటి. స్వాత్మ్యానుభవరూపం మరొకటి. అంటే పరమపురుషుని అనంత కళ్యాణ గుణములను అది పాడి భజించటమే కలిగే రసానుభూతి మొదటి తరగతికి చెందినది. కోశ తానే నాయికగా అంతరంగంలో సంభావన చేసుకొని, పరమ పురుషునే నాయకునిగా భావించి, అయోగ సంయోగ విప్రయోగాలనే అనుభవిస్తూ, ఆయన సాన్నిధ్య సౌహార్దం [illegible] విరహ మూర్ఛలు [illegible] ఏకాంతంలో సాయుజ్యాన్ని పొందగోరడం రెండో తరగతికి చెందినది. సాన్నిధ్యంలో దర్శన స్పర్శనాదిలోని సౌఖ్యాలు అనుభవించడమూ, ఎడబాటులో రాగోత్కర్ష కారణంగా అనేకమైన కల్లోల స్థితులను పొందడమూ వల్లా అందులో మరికొన్ని తీవ్ర భావాలు. ఈ విధానాన్నన్నది అనేక కారణాల వలన కల్పకుల ప్రవాహం చేసినో, కరుణ ఆనందకోశ కారణమైన ఏకత్వ ప్రాంతతం చేసినో, ప్రథమానురాగం చేతనో, నాయకుని యందు అన్యనాయికా ప్రేమ సంగమ సందేహం చూచి నాయిక ఉపాలంభాది చర్యల ప్రవర్తింపచేసే మాన శృంగార చేతనో- దీనివల్ల నెన్నో పదాలు [illegible] ప్రధానంగా, ప్రథమానురాగ, మాన శృంగారాలే వాటికే పదాలలో ఆదరణ అధికంగా లభిస్తుంది. ఈ విధంగా అష్టవిధ నాయికావస్థలూ, తదంతరత [illegible] పెక్కు పదములు, పద రచనలో ని


సులోచనా రామకన్
(మద్రాస్, ఆగస్టు 18)


మంగళం రామమూర్తి
(మద్రాస్, ఆగస్టు 21)


వి. అచ్యుతరావు
(మద్రాస్ ఆగస్టు 25)

పరకీయాంగనా విహారములెన్నదియు నాయికావస్థలూ వుంటాయి. ఇవంతా అలంకార శాస్త్రవిషయము. క్షేత్రయను బట్టి ఏర్పడ్డ ఈ అలంకార శాస్త్ర లక్షణాలకి లక్ష్యంగా తగిన అతిశయ యోగ్యములైన రచనలను క్షేత్రజ్ఞుడే మొట్టమొదట అద్వితీయంగా కావించినాడు. ఉదాహరణలెన్నైనా చూపవచ్చును. మచ్చుకి ఒకటి వినండి సావేరి రాగంలో.

ఏమరగో మా మువ్వగోపాలుడెందెన
లెన్నయుందితే చాలునే

వేమారు మారికి తగవ్ బాలిక
వెళ్ళ వెళ్ళినదో యీ [illegible]-ఎవరిదిట్టినే
నా పుణ్యము చక్కనౌ [illegible]-
కల్లలన్న చేయట దా
కె వల్ల విడకాడ్ని వెన్నెలచీటి-
ఎవరికైనా దా, వానితో నాదా-రే
వలమూ [illegible] నా వెంట [illegible] నా [illegible]
నాదౌ [illegible] సౌఖ్యము [illegible]
అలిగి మీ చేతనే నా [illegible] చేసితే-
[illegible] నొచ్చునే [illegible]
కన్నెతో [illegible]గా [illegible]-
[illegible] మువ్వగోపాలుడు
చెప్పిన [illegible]
[illegible]

ఇందులో స్వీయాస్త్రీని దివ్య [illegible] వ్యక్తమైంది. ఆయన పరకీయ నాయికా పరంగా కూడ అనుమానం హెచ్చుగా చెప్పిన పదాల వైగా పదాలు చెప్పాడు. ఇది వినండి. ఘంటారావం [illegible]

ఎన్ని తలచుకో దుఃఖమ్మా-
ఎట్లా మరువ వచ్చునమ్మా
కన్నెరో చక్కని నా దేవదేవ-
కంటి వరదుని మంగళ గుణము
మన్నన కేళి యెన్నటికి దయ-
మరువ వద్దని పాదముల బడు
వన్నింత జేసి నను దెగడ-
నవ్వు నవ్వుచు
కన్ను వీటి చెక్కు మోవి-
గళ ముద్దు పెట్టుకొని
తిన్నగ మాకు తోషము నన్ను-
తిరిగి తిరిగి చూచిన నగ-లెన్ని

ఇందులో పరకీయ నాయిక-విరహ, ప్రోషిత [illegible]పతిక వర్ణితము. ఇలా పరకీయా సామాన్య నాయికలమీద కూడా దాదాపు 50 దాకా పదాలు చెప్పారు. ఈ విధంగా క్షేత్రయ్య నాయికా దశావస్థం నెన్ని విధాలైనా రసవత్తరంగా మానవ హృదయాల లోతు తెలిసి వర్ణించాడు. ఒక్క నాయికలే [illegible] నాయకుల మనస్తత్వ భేదాలను కూడా విపులంగా చిత్రించాడు. క్షేత్రయ్య పదాలు [illegible] పైగా రచించినట్లు ప్రసిద్ధి. కాని మనకు దొరికినవి మూడు వందలకు పైచిలుకు మాత్రమే. కాని దాదాపుగా అవి అన్నీ కూడా అభినయ సర్వస్వాలే. ఆ పదాలు అభినయం చేస్తున్నప్పుడు చూసినా-లేక-వింటే చదివినా వాటిని ఆయన పొందిక [illegible]. అలంకార శాస్త్ర పరిజ్ఞానము, [illegible] ఎంత ఘనమైనవో తెలుస్తాయి, ఇది వినండి.

మగవారి వలెనే [illegible] మందిరము వెడలెను
నగవారాని మాలిని వరద తెలి[illegible]
[illegible]

ఓడదారు గొల్లంగి సిరిని [illegible] తోన-కడు చిన్నవది [illegible] కలిమి న తోను [illegible] కన్నుల [illegible] నిదుర మున్ప [illegible]-తోడరి [illegible] యుగము [illegible] తరితీపు సేయు నెమరుల [illegible] కలిక తోన-జరుగ [illegible] తెరగు [illegible] ఇది గడలకై [illegible] తిరునాళ్ళ తోన-[illegible] మువ్వగోపాలదేవరే [illegible]

ఒక విధంగా మాసినప్పుడు ఇది పరకీయ నాయికా [illegible] సంగా తోచుంది గాని లోతుగా పరిశీలిస్తే 'పరమాత్మ మువ్వగోపాలా' అనడంతో ఆ జగన్నాథ యొక్క దివ్య శృంగార లీలలను వర్ణించే [illegible] మహోదాత్త రచనగా కనిపిస్తుంది.

సాహిత్య గౌరవం

క్షేత్రజ్ఞుని కవిత్వమే చాలనరకు మారుపేరైంది. కవితలో అనితర సాధ్యమైన శయ్య ఈతని కలపడది అతిశయాని కనికూడ్గమైన లలిత పద ప్రయోగము, పాత్రోచితమైన భాష, సుకరమైన అన్వయము, వక్రోక్తులు సంహాస కల్పనలు, నానుడులు జాతీయాలు గ్రామ్యోక్తులు, అన్నిటిని ఈతని కవితకు ఆ వైశిష్ట్యాన్ని సమకూర్చాయి.

ఈతని పద రచన మనోజ్ఞమైనది భావమూ దివ్యమైనది. ఆ రెండునూ సాత్త్వికాభినయ యోగ్యములైనవి. ఇక అందులోని సంగీతమూ భావానికి వన్నె పెట్టి సమగ్రతనిచ్చి అన్నిటిని రసానుభూతిని ఇమ్మడి ముమ్మడిగా పూర్ణజాలినవి. ఇదే ఈతని రచనలలో గల సాహిత్య గౌరవం. ఇంత కన్నా మించిన యోగ్యత సాహిత్యంలో వేరేప్రత్యేకత ఏమాత్రం వున్నది?



'ఝాన్సీ లక్ష్మీబాయ్' జీవితానికి సంబంధించిన తమిళ నాటికలో పాల్గొను నటీనటవర్గం
(మద్రాస్, ఆగస్టు 18)



కమలా గోఖ్లే
(మద్రాస్, ఆగస్టు 21)

(2-వ పేజీ తరువాయి)

లేవో వారు ఏమేమి పాట్లుపడుతున్నారో, ఏమి బాధలు భరిస్తున్నారో, ఇక్కడ మన ప్రజా బాహుళ్యానికి అంతగా తెలియదు. వారికి తెలిసేది ఇటీవల ఎండు కారం కొంత పెరిగిందని ధరలు కొంత హెచ్చినవని, సిమెంటు, పంచదార, బంగారం, మొదలైనవి ధారాళంగా లభించటం లేదని. చైనా ప్రజల కష్టాలతో బాధలతో పోల్చినపుడు మన కష్టాలే కావని, బాధలే కావని మన ప్రజలకు నచ్చచెప్పటానికి మన పత్రికలు ప్రయత్నించాలి. దేనికైనా మూల్యాన్ని చెల్లించుకోక తప్పదు. చివరికి పట్టు గొడుగుకైనా కప్పు కాఫీకైనా. అయినప్పుడు దారిద్ర్యంనుంచి సుభిక్షానికి పురోగమన సాధనకు మూల్యాన్ని చెల్లించవలదా? కొన్ని శతాబ్దాల పారతంత్ర్యం తెచ్చిన దౌర్భాగ్యాలనుంచి బయటపడ్డానికి మూల్యం చెల్లించవలదా? క్రొత్తగా సముపార్జించుకొన్న మన జాతీయ స్వాతంత్ర్యాన్ని సుస్థిరపరచుకొనడానికి మూల్యాన్ని చెల్లించవలదా? స్వాతంత్ర్యం సౌభ్రాత్రం సమానావకాశాలు ప్రాతిపదికలుగా మనం నిర్మించుకొంటున్న నూతన జీవితవిధానానికి మూల్యాన్ని చెల్లించవలదా? ఈ సత్యాలన్నింటికీ మన పత్రికలు ప్రచారము అనునిత్యం వుండాలి. చైనావారిని దుయ్యబట్టుకంటంకంటె యీ పని చాలా కష్టం. ఆ విషయాలను చెప్పడంలోగల నిష్ఠురం దీనిలో ఉన్నది. అయినా పత్రికలు నిర్భయంగా నిశ్చలంగా తమ యీ కర్తవ్యాన్ని నిర్వహించాలి.

కాగా, పత్రికల మూడవ కర్తవ్యం దేశరక్షణ కృషికి విఘాతాలను కల్పించగోరేవారి కుటిలయత్నాలను వేయి కళ్ళతో కనిపెట్టి ఎప్పటికప్పుడు వాటిని బట్టబయలు చేయడం. చైనాపట్ల దాని సిద్ధాంతాలపట్ల అభిమానంవల్ల మన రక్షణ సన్నాహాలకు ఏవో ఒక విధంగా అంతరాయాలు కల్పించాలని చూస్తున్నవారు మన దేశంలో కొందరు లేకపోలేదు. ఇది జాతీయ విద్రోహచర్యగా వీరు భావించరు. జాతీయతకు అతీతులమైన అంతర్జాతీయవాదులమని తమను తాము వీరు భావించుకొంటారు. వీరి విషయంలో ఇది చిత్తశుద్ధితో కూడిన విశ్వాసమే కావచ్చు. అయినా మన స్వాతంత్ర్యానికి మన జీవిత విధానానికి ప్రమాదం తెచ్చే విశ్వాసం ఇది. అందువల్ల దీన్ని సహించరాదు-క్షమించరాదు. దీనికి లోనై రక్షణ కృషికి అడ్డుపడేవారినందరినీ చీడపురుగులుగా ఏరివేయాలి. ఈ విషయంలో పత్రికలు దేశానికి చేయగు చేయగల సేవ ఎంతో ఉన్నది.

వదంతుల వ్యాప్తిని నిరోధించడం, రక్షణనిధి సేకరణ యత్నాలతో సహకరించడం, సాయుధ బలాలలో ప్రవేశాన్ని ప్రోత్సహించడం, ఇవి కూడా పత్రికల కర్తవ్యాలే. ఇవి ప్రధాన కర్తవ్యాలైనందువల్ల వీటిని గురించి నేను ప్రత్యేకంగా వివరించబోను.

ఉదాత్తమైన పాత్ర

ప్రధాన కర్తవ్యాలుగా నేను భావిస్తున్న వాటిలో మరొకదాన్ని మాత్రం మనవి చేస్తాను. దేశరక్షణ కృషిలో అది యుద్ధరంగంలో కానివ్వండి. లేదా ఇతర రంగాలలో కానివ్వండి ఏవైనా లోపాలు జరుగుతూంటే వాటి నివారణకు పత్రికలు విధిగా ఆందోళన చేయాలి. క్రిమియన్ యుద్ధంలో గాయపడుతున్న బ్రిటీషు సైనికులకు వైద్యసదుపాయాలు తగినంతగా కాని-తగినంత త్వరగా కాని లభించడం లేదని లండన్ టైమ్స్ పత్రికకు విలియం రసెల్ యుద్ధరంగం నుంచి పంపిన రిపోర్టుల ఫలితంగా వాటి ఆధారంపై టైమ్స్ జరిపిన ఆందోళనఫలితంగా ఎంతో మేలు జరిగింది. ఇదేవిధంగా మొదటి ప్రపంచ యుద్ధంలో పశ్చిమ రంగంలోని బ్రిటిష్ సైన్యాలకు తగు ఫిరంగి గుండ్లు వలసిన సంఖ్యలో అందటంలేదని డెయిలీ మెయిల్ పత్రికద్వారా దాని సంస్థాపకుడు లార్డ్ నార్త్ క్లిఫ్ కొనసాగించిన ఆందోళన కూడా సత్ఫలితాన్నిచ్చింది. మన దేశంలో అట్టి అవసరాలు రాబోవనే ఆశిద్దాము. దురదృష్టవశాన ఇట్టివి వస్తేమాత్రం పత్రికలు ధీరోదాత్తంగా తమవిధిని నిర్వర్తించాలి.

జాతీయ స్వాతంత్ర్య సాధనకు జరిగిన పోరాటాలలో మన పత్రికలు నిర్వహించినపాత్ర సువర్ణాక్షరాలతో వ్రాయదగినటువంటిది. అంతకంటె ఘనమైన ఉదాత్తమైన పాత్రను జాతీయ స్వాతంత్ర్య రక్షణ విషయంలో అవి వహించాలి.



పి. కె. మదురై : నాదస్వరం
(మద్రాస్, ఆగస్టు 21)



ఎ. కె. సుబ్బారావు: వేణువు
[బెంగుళూర్, ఆగస్టు 28]



కె. ఎస్. రుక్మిణి
(మద్రాసునుంచి ప్రసారితము)



అఖిల భారత వినోద కార్యక్రమములు

ఆగస్టు 16-వ తేదీ శుక్రవారం నుండి ఆగస్టు 31-వ తేదీ శనివారం వరకు

ఆగస్టు 18, 25 ఆదివారాలు మినహా

ప్రసారము

49.67 మీ (6040 కిలోసై)
49.30 మీ (6085 కిలోసై)

7-00 అరుణోదయ సంగీతమంజరి
7-30 వందన్‌వార్ భక్తి గీతావళి
8-00 ఝంకార్ వాద్య సంగీతం
8-15 ప్రత్యేక వార్తా ప్రసారము (హిందీ)
8-30 మధువన్
8-57 ఝరోఖా నేటి కార్యక్రమముల వివరణ
9-00 కర్ణప్రియ
9-15 రాగ్ తరంగ్
9-30 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

41.44 మీ (7240 కిలోసై)
41.32 మీ (7260 కిలోసై)

11-00 ఇంద్రధనుస్సు వరంగ కార్యక్రమము
12-00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము III

31.41 మీ (9550 కిలోసై)
41.32 మీ (7260 కిలోసై)

2-00 మనోరంజన్ మీరుకోరిన పాటలు
3-00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

42.13 మీ (7120 కిలోసై)

కర్ణాటక సంగీత కార్యక్రమము

4-00 గీతమాలిక
4-15 అంజలి-గీతావళి
4-30 వాద్య సంగీత్
4-45 మధురగీతం మీరుకోరిన పాటలు (మంగళ, శుక్ర, ఆదివారములు)
5-30 గానామృత్ శాస్త్రీయ సంగీతం
5-45 జయమాల
6-15 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము V

31.14 మీ (9635 కిలోసై)
49.30 మీ (6085 కిలోసై)

6-30 బాగ్‌బహార్ ప్రసిద్ధ పురాతన గీతాలు
6-45 ఉదయగాన్ దేశభక్తి గీతాలు, బృందగానము
7-00 పుష్పావళి మీరు మెచ్చిన పాటలు
7-30 గజల్ గీతా గుచ్ఛము
8-00 స్వరావళి శ్రోతల ఉత్తరాలు
8-15 ప్రత్యేక వార్తా ప్రసారము (హిందీ)
8-30 మన్-చాహే గీత్ మీరుకోరిన పాటలు
8-55 ఆజ్ కీ బాత్
9-00 హవా మహల్ నాటికలు, రూపకములు హాస్య రచనలు
9-15 మంజూషా జానపద, ప్రాంతీయ సంగీతం
9-30 రాగ్‌రంగ్
9-42 ఝరోఖా రేపటి కార్యక్రమముల వివరణ (శనివారములు మినహా)
9-45 ప్రసార సమాప్తి

ప్రత్యేక కార్యక్రమము

ఆగస్టు 17, 24, 31 శనివారాలు

రా॥ 9-45 నుండి 11-00 వరకు
50.38 మీ (5955 కిలోసై)
10-00 నుండి 11-00 వరకు
49.30 మీ (6085 కిలోసై)

9-45 నాదరంజని వాద్య సంగీతం
10-00 గీతమంజరి లలిత సంగీతం
10-40 రంగవాణి కర్ణాటక శాస్త్రీయ సంగీతం
10-54 ఝరోఖా వచ్చేవారపు కార్యక్రమాల వివరాలు
11-00 ప్రసార సమాప్తి

ఆగస్టు 18, 25 ఆదివారాలు మరియు ముఖ్యమైన పండుగ దినాలు

ఉ॥ ప్రసారము I

49.67 మీ (6040 కిలోసై)
49.30 మీ (6085 కిలోసై)

7-00 అరుణోదయ సంగీతమంజరి
7-30 వందన్‌వార్ భక్తి గీతాలు
8-00 ఝంకార్ వాద్య సంగీతం
8-15 ప్రత్యేక వార్తా ప్రసారము (హిందీ)
8-30 గీతోంభరీ కహానీ పాటలతో కూర్చిన కథ
8-57 ఝరోఖా నేటి కార్యక్రమముల వివరణ
9-00 కర్ణప్రియ సంగీత మంజరి
9-15 రాగ్ తరంగ్
9-30 ప్రసార సమాప్తి

ప్రసారము II

41.44 మీ (7240 కిలోసై)
41.32 మీ (7260 కిలోసై)

10-15 రంగావళి
10-30 చిత్రధ్వని సంక్షిప్త చలచ్చిత్రం
[ప్రతినెలా పై కార్యక్రమము మొదటి ఆదివారం ప్రసారమగును]
10-45 రత్నాకర్ నాటికలు, హాస్యరచనలు, కథలు
11-00 బాగ్‌బహార్
11-30 చౌకడా మాటలు, పాటలు
12-00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము III

31.41 మీ (9550 కిలోసై)
41.32 మీ (7260 కిలోసై)

2-00 మనోరంజన్ మీరుకోరిన పాటలు
3-00 అప్నాఘర్ మీ ఇంట్లో అందరికీ
3-30 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

42.13 మీ (7120 కిలోసై)

కర్ణాటక సంగీత కార్యక్రమము

4-00 గీత మాలిక
4-15 అంజలి-గీతావళి
4-30 వాద్య సంగీత్
4-45 మధుర గీతం మీరుకోరిన పాటలు (మంగళ, శుక్ర, ఆదివారములు)
5-30 గానామృత్ శాస్త్రీయ సంగీతం
5-45 జయమాల
6-15 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము V


31.14 మీ (9635 కిలోసై)
49.30 మీ (6085 కిలోసై)

6-30 బాగ్‌బహార్ ప్రసిద్ధ పురాతన గీతాలు
6-45 ఉదయగాన్ దేశభక్తి గీతాలు, బృందగానము
7-00 పుష్పావళి మీరు మెచ్చిన పాటలు
7-30 గజల్ గీతా గుచ్ఛము
8-00 స్వరావళి శ్రోతల ఉత్తరాలు
8-15 ప్రత్యేక వార్తా ప్రసారము (హిందీ)
8-30 మన్-చాహే-గీత్ మీరుకోరిన పాటలు
8-55 ఆజ్ కీ బాత్
9-00 హవా మహల్ నాటికలు, రూపకములు హాస్య రచనలు
9-15 మంజూషా జానపద, ప్రాంతీయ సంగీతం
9-30 రాగ్‌రంగ్
9-42 ఝరోఖా రేపటి కార్యక్రమముల వివరణ
9-45 ప్రసార సమాప్తి

ఇతర వివరములకు: ప్రొడ్యూసర్, 'వివిధభారతి' ఆకాశవాణి, పోస్ట్‌బాక్స్ 4, బొంబాయి-1.

Printed at The Royal Printing Works, Madras-2. Edited and Published by the Station Director, All India Radio, Madras-4


ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో
పంచవర్ష ప్రణాళిక ప్రత్యేక ప్రచార సంఘ సభ్యుల
చర్చలు




సంఘ అధ్యక్షులు శ్రీ విద్యాలంకర్, ఇతర సభ్యులు ఆకాశవాణి కేంద్రానికి వస్తూన్న దృశ్యం



చర్చలో నిమగ్నులైన సంఘ సభ్యులు



స్టేషన్ డైరెక్టర్ తో ముచ్చటింపు




సంఘసమావేశానికి సంబంధించిన మరొక దృశ్యం



వైమానికురాలు (పైలెట్) కుమారి నిర్మలతో పరిచయము
(స్త్రీల సంచిక కార్యక్రమము, మద్రాస్ ఆగస్టు 12)

Regd No. M 5404



"గజానన"

చిత్రకారుడు: మారేమండ శ్రీనివాసరావు

[వినాయక చతుర్థి సందర్భంలో విజయవాడ కేంద్రం ఏర్పాటుచేసే కార్యక్రమాన్ని అగస్టు 28-వ తేదీన వినండి.]